తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

ఆదివారం,14.07.2024 పేజీలు : 08

Follow :

## ఆన్లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడి...

# దొంగలుగా మారి..

- ట్రాక్టర్ దొంగిలించిన నలుగురు అరెస్ట్
- ట్రాక్టర్, కల్టివేటర్, స్విఫ్ట్ డిజైర్ కార్, ద్విచక్ర వాహనం,5 మొబైల్ ఫోన్లు స్వాధీనం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ వెల్లడి



వేములవాడ,జులై 13 (జనంసాక్షి):ఆన్లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడి ట్రాక్టర్ దొంగతనికి పాల్పడిన నాలుగురు దొంగలు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ తెలిపారు. బోయిన్పల్లి మండలం వర్ధవెల్లి గ్రామానికి చెందిన మందల సాయి, మందల వెంకటేష్,మందల వంశీ లు అనే ముగ్గురు వ్యక్తులు ఆన్లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడి డబ్బులు సరిపడక బోయినపల్లి మండలం రాజన్న పేట కు చెందిన ఈడుగు కనుకయ్య తన పొలంలో దున్నటానికి ట్రాక్టర్ ను పెట్టుకోగా అధి గమనించిన ముగ్గురు వ్యక్తులు అట్టి ట్రాక్టర్ ను దొంగలించి అమ్మలని నిర్ణయించుకొని రాత్రి సమయంలో ఎవరు లేని సమయంలో చూసి ట్రాక్టర్ కు ఉన్న కేజి వీల్స్ ను అక్కడే వదిలేసి ట్రాక్టర్ కు ఉన్న కల్టివేటర్ తో సహ దొంగలించుకుని పారిపోగా ఈడుగు కనుకయ్య ఈ నెల 2 న బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా కేసు నమోధు చేసి ధర్యాప్తులో భాగంగా వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఆధ్వర్యంలో రూరల్ సి.ఐ శ్రీనివాస్, బోయినీపెల్లి ఎస్.ఐ పృథ్వీధర్ గౌడ్,కానిస్టేబుళ్లు కోటేశ్వర్,తిరుపతిలతో టీం ఏర్పాటు చేసి సిసి కెమెరాల ఆధారంగా నిందుతుల్ని పట్టుకున్నారు.వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.దొంగలను పట్టుకోవడం లో చాకచక్యంగా వ్యవహరించిన సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ పృథ్వీధర్ గౌడ్,కానిస్టేబుల్ కొటేశ్వర్,తిరుపతి లను అభినందించి రివార్డు అందజేశారు.ఎస్పీ వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ పృథ్వీధర్ గౌడ్,సిబ్బంది ఉన్నారు.వన మహోత్సవంలో భాగంగా శనివారం రోజున వేములవాడ పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ ఏ ఎస్పి శేషాద్రిని రెడ్డి,కలిసి మొక్కలు నాటారు, ఆయన వెంట సిఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్ఐలు మారుతి, అంజయ్య ,బోయినిపేల్లి ఎస్సై పృథ్విధర్ గౌడ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# క్వారీలతో మూగజీవాలకు ఇక్కట్లు

జగిత్యాల్ క్రైమ్ (జనంసాక్షి ):జగిత్యాల జిల్లా వెలగటూర్ మండలనీ లోని శాలిబండ సమీపంలోని ఫారెస్ట్ గుట్టకు సమీపంలోని గ్రానైట్ క్వారీ వల్ల అడవి జంతువుల ప్రాణానికి ప్రమాదకరంగా మారాయి. అనునిత్యము రణ గుణ ధ్వనుల వల్ల మూగ జీవాలు, స్వరిస్పృపాలు, వన్యప్రాణులు, జాతీయ పక్షులకు ప్రాణాంత కరంగా మారాయి. పలుచోట్ల బ్లాస్టులు నిర్వహించడం ద్వారా రాళ్లు తగిలి జీవరాశులు కనుమరుతున్న దాఖలాలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి సూచికలు లేకుండా ఎక్కువ మోతాదులో హెక్టార్లలో క్వారీల నుండి గ్రానైట్ను వెలికి తీయడం, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ గ్రానైట్ ద్వారా కోట్ల రూపాయలు ఆర్జిస్తున్న సంఘటనలు ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణ లేకుండా రెవెన్యూ అనుమతుల పేరిట, మైనింగ్ అధికారు ల పర్యవేక్షణ కూడా కరువైనట్లు అధికారులు మాములుగా వ్యవహరిస్తున్నారు. కంచె చేనే మేస్తే కాపాడే వారెవరు అన్న చందంగా అధికారుల తీరు పలు విమర్శలకు దారినిస్తున్నాయి. గ్రానైట్ క్వారీల నుండి వెలువడే నీటిని బయటకు పంపడం ద్వారా కప్పారావుపేట బీట్ పరిధిలోని రాయపట్నం సెక్షన్ ధర్మపురి రేంజ్ లో తెలంగాణ ప్రభుత్వం అటవీ శాఖ ఆధ్వర్యంలో శానబండ వద్ద కంప సీఏ పథకం ద్వారా నిర్మాణమైన గేట్ వద్ద గుట్ట సమీపంలో జీవరాసులు అంతరించిపోతున్నాయి. హరితహారం పేరిట ప్రభుత్వం మొక్కలను నాటి ఆటవిక సంపదను పెంపొందిస్తే గ్రానైట్ క్వారీలు వెలువడి శబ్దాల మూలంగా జీవరాశులకు ఇబ్బందికరంగా మారాయి. అంతేకాకుండా ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకపోవడం, సూచికలు లేకపోవడం, గ్రానైట్ క్వారీల నుండి రాళ్లను ట్రక్కుల ద్వారా అనునిత్యం సరఫరా చేయడం ద్వారా రహదారులు దెబ్బతిని ప్రమాదకరంగా మారాయి. రైతుల పంట పొలాలకు, మామిడి తోటలకు ఇబ్బందికరంగా మారి జీవరాసులు సమీప గ్రామాల్లోకి రావడం తో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. గుట్టల ప్రక్కనే క్వారీల ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయడం ఇంతవరకు సబబు అని జిల్లా ప్రజలు ప్రశ్నిస్తున్నారు?



## ఆదమరిస్తే అనంతలోకాలకే...

**ప్రమాదకరంగా మారిన మురికి గుంత...**

జమ్మికుంట(జనంసాక్షి):జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 23 వార్డులో ప్రమాదకరంగా మారిన మురికిగుంత మూడు సంవత్సరాల క్రితం చెత్త చెదారం పేరుకుపోయిన సందర్భంలో మున్సిపాలిటీ సిబ్బంది ఈ మురికి గుంతను తవ్వడం జరిగింది. అప్పుడు సమస్య పరిష్కారం కాగానే అట్టి మురికి కాలువ మరమ్మతను చేయాలనే విషయం మరిచారు. ఆ వార్డు ప్రజలు చాలా సార్లు మున్సిపల్ కమిషనర్ కు మిగతాధికారులకు ఎన్నిసార్లు కలిసి విన్నవించుకున్న మరమ్మత్తుల నిమిత్తం వినతి పత్రాలు ఇచ్చిన అధికారులు స్పందించకపోవడం గమనార్హం.ఈ దారిపై రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు ఈ గుంతలో పడే ప్రమాదం ఉంది. రాత్రి సమయంలో ఆ ప్రాంతం అంత చీకటి మయంగా ఉంటుందనీ రోడ్డు సరిగా కనబడకపోవడంతొ అదే సమయంలో ఆ దారి నుండి వచ్చే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని ప్రజలు అంటున్నారు.మున్సిపాలిటీ సిబ్బంది వెంటనే స్పందించి దీనిని మరమ్మత్తు చేసి ఆ రోడ్డులో ప్రయాణించే ప్రజలను వాహనదారులను ప్రమాదాల నుండి కాపాడాలని కోరుతున్నారు



## వేములవాడ రాజన్న సేవలో మెదక్ ఎంపీ

**వేములవాడ,జులై 13 (జనంసాక్షి)**

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారినీ శనివారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులతో పాటు ఇతర మొక్కులు చెల్లించుకొని సేవలో తరించారు. అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేశారు. వారి వెంట ఆలయ అధికారులు, బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు,తదితరులు ఉన్నారు.

# చెక్కుల పేరుతో పైసల 'దందా'..

**కాంగ్రెస్ నాయకుడి చేతి వాటం...**
**లబ్దిదారుల నుండి డబ్బుల వసూళ్ళు...**
**చెక్కుల పంపిణి లో మొరపెట్టుకున్న బాదితురాలు..**



**తంగళ్ళపల్లి (జనంసాక్షి):**కళ్యాణ లక్ష్మి పథకం వర్తింప చేస్తానని ఓ కాంగ్రెస్ నాయకుడు చేతివాటం ప్రదర్శించాడు. తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీకి చెందిన కాంచన చంద్రకళ అనే మహిళ తన కూతురు కు 18 నెలల క్రితం వివాహం చేసింది. ప్రభుత్వం అందించే కల్యాణ లక్ష్మి పథకం వర్తింపు కోసం ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకున్ని ఆశ్రయించింది. కళ్యాణ లక్ష్మి పథకం వర్తింప చేస్తానని.. ఆ పథకానికి దరఖాస్తు చేయడం కోసం ఖర్చులు ఉంటాయని ఆమె వద్ద నుండి రూ.7వేలు వసూలు చేశాడు. శనివారం కళ్యాణ లక్ష్మి లబ్ధిదారుల కు చెక్కుల పంపిణీ కార్యక్రమం మండల కేంద్రంలో నిర్వహించారు. దీంతో ఆశగా తనకు కళ్యాణ లక్ష్మి పథకం కింద చెక్కు అందుతుందని ఆది శ్రీనివాస్ హాజరైన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి సదరు మహిళా హాజరయింది. తీరా లబ్ధిదారుల జాబితాలో తన పేరు లేకపోవడంతో ఆ నాయకుని పై ఆగ్రహం వ్యక్తం చేసింది. విషయాన్ని మీడియా దృష్టికి సైతం తీసుకువచ్చింది. బాధిత మహిళ కాంచన చంద్రకళ తెలిపిన వివరాల ప్రకారం.... ఇందిరమ్మ కాలనీకి చెందిన కాంగ్రెస్ సోషల్ మీడియా లో ప్రముఖ నాయకుడిగా వ్యవహరిస్తున్న గడ్డం మధు (చోటు) కళ్యాణ లక్ష్మి చెక్కు త్వరగా ఇప్పిస్తానని చెప్పి నమ్మబలికి రూ.7వేలు వసూలు చేశాడని ఆమె తెలిపింది. కానీ లబ్ధిదారుల జాబితాలో తన పేరు మాత్రం రాలేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయం కాస్త ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టి కి తీసుకెళ్లగా చోటు ను పిలిచి మందలించి వెంటనే ఈ విషయం పై నీ వివరణ ఇవ్వాలని లేదంటే నీ పై చర్యలు తప్పవని చోటు ను హెచ్చరిస్తూ... ఈ విషయంపై ఎంక్వైరీ చేసి నివేదిక అందించాలని ఆర్డీవో రమేష్ ను అదేశించారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలి

## ఆర్జీ-2 జీఎం ఎల్వీ సూర్యనారాయణ
## ఓసీపీ-3 ప్రాజెక్టు బేస్‌వర్క్‌షాప్‌లో వనమహోత్సవం



**యైటీంక్లయిన్ కాలని జూలై 13 (జనం సాక్షి):** ప్రతి ఒక్కరూ మొక్కల ను నాటి వా టిని సంరక్షించాలని ఆర్జీ-2 జీఎం ఎల్వీ సూర్యానా రాయ ణ అన్నారు. రామగుం డం-2 ఏరియాలోని ఓసిపి-3 ఉపరితల గని బేస్ వర్క్‌షాప్ ప్రాంగణములో శనివారము నిర్వహించిన వనమహోత్సవం కార్యక్ర మంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని వనమహోత్సవ కార్యక్రమములో భాగంగా అర్జీ-2 ఏరియాలో 3333 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఎన్నో పర్యావరణహిత కార్యక్రమాలు చేపట్టి, ఉద్యోగులచేత లక్షలాది మొక్కలను నాటించడం, వాటిని సంరక్షించడం జరుగు తుందన్నారు. సింగరేణి వ్యాప్తంగా సుమారుగా 18 వేల మొక్కలను స్వయంగా నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ పురస్కారం అందుకున్న సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ మార్గదర్శకత్వంలో సింగరేణి వ్యాప్తంగా మొక్కలను నాటించి వనాలను సైతం పెంచుతున్నట్టు తెలిపారు. ఆర్జీ-2 ఏరియాలో ఈ సంవత్సరం 43 హెక్టార్లలలో లక్ష 1,03,033 మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అలాగే 15వేల మొక్కలను ఉద్యోగులకు పరిసర గ్రామాల ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు అంతేకాకుండా చెట్లను పెంచడం వలన కలిగే లాభాలను తెలియజేస్తూ, అవగాహన కల్పిస్తూ పరిసర గ్రామాల ప్రజలకు మొక్కలను పంపిణీ చేయించి నాటించడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ వీలయినన్ని మొక్కలు నాటుతూ, మన బంధుమిత్రులతో కూడా మొక్కలు నాటిస్తూ, పర్యవనాన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ప్రాజెక్టు ఇంజనీర్ రాజాజీ, డిజిఎం (ప) జి రాజేంద్రప్రసాద్, డీజీఎం ఐఈడీ మురళీకృష్ణ, పర్యావరణాధికారి కొత్తూర్ సురేష్ బాబు, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయ్, బేస్ వర్క్‌షాప్ ఇంచార్జీ ఇంజనీర్ రామకృష్ణ, జనార్ధన్, ఏరియా సెక్యూరిటీ అధికారి మహమ్మద్ షరీఫ్, ఓసిపి-3 ఫిట్ సెక్రటరీ ఇజ్జ రాజయ్య, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

## మండల ప్రత్యేక అధికారి ఆదిరెడ్డి




**మంథని,జూలై 13 (జనంసాక్షి) :** కమాన్ పూర్ మండలంలోని అన్నీ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని మండల, గ్రామ స్థాయి అధికారులకు సూచించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి తెలిపారు. కమాన్ పూర్ మండ లంలోని జూలపల్లి గ్రామంలో శనివారం జూలపల్లి గ్రామంలో పారిశుధ్య నిర్వాహణ పై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ స్థాయి అధికారులు, సిబ్బందితో కలిసి పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు పారిశుధ్య నిర్వాహణ తీరు పట్ల అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైపాడ్ వంటి వ్యాద్దుల బారిన పడకుండా ఉండాలంటే ఇంటి యజమానులు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని సూచించారు. గ్రామాల్లో మురికి కాలువల్లో పూడికతీత చేపట్టి బ్లీచింగ్ పౌడర్ చెల్లించాలని, తాగునీటి ట్యాంకుల్లో క్లోరోనేషన్ చేయాలని, పిచ్చి మొక్కలు తొలిగించాలని గ్రామ అధి కారులకు ఆదేశాలు జారీ చేశారు. పారిశుధ్య నిర్వాహణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామ అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలో ప్రభుత్వం నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడివో శేషయ్య సూరి, గ్రామ పంచాయతీ కార్యదర్శి బర్ల భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**తంగళ్ళపల్లి జూలై 13 (జనం సాక్షి)**పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడు తున్న ట్లు ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డితో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సబ్బండ వర్గాల అభ్యున్నతికి సిఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన వెల్లడించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విదంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ నీ ఐదు లక్షల నుండి పది లక్షల వరకు పెంచి నిరుపే దలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందజేయడానికి పాటుపడుతున్న ట్లు ఆయన తెలిపారు.రైతును రాజును చేయడానికి ఆగష్టు లోపు రెండు లక్షల రుణ మాఫీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వివరించారు.200యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తూ పేదల ఇండ్లల్లో వెలుగులు నింపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేన న్నారు. రాబోయే రోజుల్లో నిరుపేదల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి,వారి జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ అధికారి ఆర్డీఓ రమేష్, ప్యాక్స్ చైర్మన్లు భాస్కర్ గౌడ్,బండి దేవదాస్, తహసిల్దార్ వెంకటలక్ష్మి,మాజి జెడ్పీటిసి మంజుల లింగారెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ గాన కోకిల అవార్డు అందుకున్న నూనె రాజేశం



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర కవి, గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర నాయకులు నూనె రాజేశంను తెలంగాణ గాన కోకిల అవార్డు అందుకున్నాడు. కరీం నగర్ ప్రెస్ భవన్ లో నిర్వహించిన తెలంగాణ ఉద్యమ పీపుల్స్ ముమెంట్ సమాస్థ అధ్య క్షులు మేకల చంద్రశేఖర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ముక్కెర సంపత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ గాన కోకిల అవార్డును నూనె రాజేశంకు పలుపురు ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు.

# బాధిత కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ చేయూత



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని రాం నగర్ కు చెందిన మట్ట గోపాల్, పెంచికల్ పేటలోని పాత ఎస్సీ కాలనీకి చెందిన ఇరుగురాల లక్ష్మిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ బాధిత కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి తమ ఫౌండేషన్ ద్వారా మట్ట గోపాల్ కుటుంబానికి 50 కిలోలు, లక్ష్మీ కుటుంబానికి 25 కిలోల బియ్యం, అలాగే కమాన్ పూర్ లోని కేశవనగర్ కు చెందిన తోటపల్లి భూమయ్య గొంతు కాన్సర్ తో భాధ పడుతున్న బాధితుడికి నెలకు సరిపడా బియ్యంతో పాటు కిరాణా సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ సభ్యులు జంగపల్లి లక్ష్మణ్, గెల్లు లింగయ్య, చెన్నోజు చంద్రశేఖర్, కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్ తో పాటు జంగపల్లి శ్రీను, జంగపల్లి రవి, జంగపల్లి తిరుపతి, కర్ణం సంతోష్, నీలి రాజయ్య, మట్ట నర్సయ్య, గర్రెపల్లి వెంకన్న, సాంబమూర్తి మరియు కుటుంబ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వండి

## పోలీసులను కోరిన నేరెళ్ల బాధితుడు కోళ హరీష్



**తంగళ్ళపల్లి జులై 13(జనం సాక్షి)**న్యాయం కోసం చేపట్టే రిలే నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వాలని తంగళ్ళపల్లి పోలీసులను నేరెళ్ల బాధితుడు కొళ హరీష్ కోరారు. తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన కోల హరీష్ నేరెళ్ల సంఘటనలో తమకు న్యాయం జరగలేదని, అక్రమంగా తమపై దాడి చేసిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు కోర్టుల,అధికారుల చుట్టూ తిరిగిన తమకు న్యాయం జరగలేదని ఆరోపించాడు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని కోరుతూ... నేరెళ్ల గ్రామంలో చేపట్టే రిలే నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వాలని పోలీసులకు హరీష్ విన్నవించాడు.

## అనారోగ్యంతో మృతి చెందిన పోలీస్ జాగిలం ట్యాంగో పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**తంగళ్ళపల్లి జులై 13( జనం సాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా హెడ్ క్వార్టర్ లో గత 08 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న (జర్మన్ షెఫర్డ్) సంతతికి చెందిన పోలీస్ జాగిలం ట్యాంగో అనారోగ్యంతో ఈ రోజు ఉదయం మరణించినది. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ అధికారులు , పోలీస్ జాగిలం హ్యాండ్లర్ లక్ష్మణ్ తో కలసి ట్యాంగో పై పుష్పగుచ్ఛాలు వేసి ఘనంగా నివాళులర్పించి ట్యాంగో సేవలు మరువలేనివని ఎస్పీ సంతాపాన్ని వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ఎస్పీ గారుమాట్లాడుతు ట్యాంగో గత 08 సంవత్సరాల నుండి జిల్లాలో 15 హత్య కేసులలో,84 దొంగతనాలలో మొత్తంగా 99 కేసులలో నిందుతులను , గుర్తించడంలో చాకచక్యంగా వ్యవహరించి విధులు నిర్వహించదని కొనియాడారు. 2017 సంవత్సరంలో ట్యాంగో తన హ్యాండ్లర్ లక్ష్మణ్ తో పాటుగా ఎనిమిది నెలల పాటు మొయినాబాద్ నందు బేసిక్ ట్రైనింగ్ పూర్తి చేసుకుని జిల్లాకు కేటాయించగా జిల్లాలో 08 సంవత్సరాలుగా సేవలందించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్.ఐ లు యాదగిరి, మాధుకర్, లక్ష్మణ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# చెక్కుల పేరుతో పైసల "దందా"

## కాంగ్రెస్ నాయకుడి చేతి వాటం

## లబ్దిదారుల నుండి డబ్బుల వసూళ్ళు



**తంగళ్ళపల్లి జూలై 13 (జనం సాక్షి)**కళ్యాణ లక్ష్మి పథకం వర్తింప చేస్తానని ఓ కాంగ్రెస్ నాయకుడు చేతివాటం ప్రదర్శి ంచాడు. తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాల నీకి చెందిన కాంచన చంద్రకళ అనే మహిళ తన కూ తురు కు 18 నెలల క్రితం వివాహం చేసింది. ప్రభుత్వం అందించే కల్యాణ లక్ష్మి పథకం వర్తింపు కోసం ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకున్ని ఆశ్రయించింది. కళ్యాణ లక్ష్మి పథకం వర్తింప చేస్తానని.. ఆ పథకానికి దరఖాస్తు చేయడం కోసం ఖర్చులు ఉంటాయని ఆమె వద్ద నుండి రూ.7వేలు వసూలు చేశాడు. శనివారం కళ్యాణ లక్ష్మి లబ్ధిదారుల కు చెక్కుల పంపిణీ కార్యక్రమం మండల కేంద్రంలో నిర్వహించారు. దీంతో ఆశగా తనకు కళ్యాణ లక్ష్మి పథకం కింద చెక్కు అందుతుందని ఆది శ్రీనివాస్ హాజరైన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి సదరు మహిళా హాజరయింది. తీరా లబ్ధిదారుల జాబితాలో తన పేరు లేకపోవడంతో ఆ నాయకుని పై ఆగ్రహం వ్యక్తం చేసింది. విషయాన్ని మీడియా దృష్టికి సైతం తీసుకువచ్చింది. బాధిత మహిళ కాంచన చంద్రకళ తెలిపిన వివరాల ప్రకారం.... ఇందిరమ్మ కాలనీకి చెందిన కాంగ్రెస్ సోషల్ మీడియా లో ప్రముఖ నాయ కుడిగా వ్యవహరిస్తున్న గడ్డం మధు (చోటు) కళ్యాణ లక్ష్మి చెక్కు త్వరగా ఇప్పిస్తానని చెప్పి నమ్మబలికి రూ.7వేలు వసూలు చేశాడని ఆమె తెలిపింది. కానీ లబ్ధిదారుల జాబితాలో తన పేరు మాత్రం రాలేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయం కాస్త ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టి కి తీసుకెళ్లగా చోటు ను పిలిచి మందలించి వెంటనే ఈ విషయం పై నీ వివరణ ఇవ్వాలని లేదంటే నీ పై చర్యలు తప్పవని చోటు ను హెచ్చరిస్తూ... ఈ విషయంపై ఎంక్వైరీ చేసి నివేదిక అందించాలని ఆర్డీవో రమేష్ ను ఆదేశించారు.

## చెరువు కట్టను కబ్జా చేస్తున్నారని బిట్టుపల్లి రైతుల ఆందోళన



**మంథని,( జనంసాక్షి):** ఏకంగా చెరువు కట్టను కబ్జా చేస్తున్నారని పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని బిట్టుపల్లి గ్రామం లో రైతులు శనివారం ఉదయం ఆందోళన చేశారు. కొంతమంది వ్యక్తులు జెసిబి తో కలిసి గ్రామంలోని బిట్టుపల్లి చెరువు కట్టను కబ్జా చేసేందుకు ప్రయత్నం చేయగా గ్రామంలోని రైతులకు అక్కడికి చేరుకుని ఆందోళన చేశారు. పెద్ద చెరువు కింద సుమారుగా 500 ఎకరాల ఆయకట్టు ఉందని కట్టలేకుంటే చేరువు ఎలా అగుద్దని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి మంథని ఎస్ఐ వెంకటకృష్ణ తన సిబ్బంది తో చేరుకొని రైతులతో మాట్లాడుతున్నారు. జిల్లా కలెక్టర్ గ్రామానికి రావాలని గ్రామస్తులు కోరారు.

## లద్నాపూర్ భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**మంథని,( జనంసాక్షి):** మంథని నియో జకవర్గం రామగిరి మండలంలోని లద్నాపూర్ భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ఐ టీ, పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీ ధ ర్ అన్నారు. హైదరాబాద్ లో ఆదర్శ నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బా బును లద్నాపూర్ భూ నిర్వాసితులు కలిసి వారి సమస్యలను తెలిపారు. గ్రామంలో మిగిలి ఉన్న 283 ఆర్ అండ్ అర్ ప్యాకేజీ సమస్యలను మంత్రికి వివరి ంచారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... సింగరేణి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ తొ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి భూ నిర్వాసితుల సమస్యలపై పరిష్కారం చేస్తా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లద్నాపూర్ భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు నియమ నిబంధనలు పాటించాలి

## మున్సిపల్ చైర్పర్సన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 13 (జనం సాక్షి)**ఆటో డ్రైవర్లు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కామారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ జిపిఎన్ రోడ్ లలో శనివారం ఆటో యూనియన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ మాట్లాడుతూ, మద్యం తాగి ఎవరు కూడా ఆటో నడపొద్దని,లైసెన్స్ ప్రతి ఒక్కరికి ఉండాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని,చైర్పర్సన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, పండ్ల రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు గడుగుల శీను, ఆటో యూనియన్ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి వెంకట్ గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 13 (జనం సాక్షి)**కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు.కామారెడ్డి లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను సత్వరం అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. వ్యవసాయ కూలీలకు మహిళలకు హార్దిక సహాయం చేయాలని కౌలు రైతులకు ఈ వాన కాలం నుండి రైతు భరోసా అమలు చేయాలని పంటల బీమా పథకాన్ని రైతాంగానికి ఉపయోగపడే విధంగా భీమా ప్రీమియం ప్రభుత్వం భరించి అమలు చేయాలని ధరణి సమస్యలు పరిష్కరించాలని రెండు లక్షల లోపు రుణమాఫీ అమలు చేయాలని ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ధాన్యానికి ఇతర పంటలకు బోనస్ ఇవ్వాలని వ్యవసాయ ప్రణాళిక వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫీజు రీయంబర్స్ బకాయిలు విడుదల చేయాలని జాబ్ క్యాలెండర్ ప్రక టించి కాళీ పోస్టులను భర్తీ చేయాలని అన్ని రకాల పెన్షన్లను పెంచాలని ఇళ్ల స్థలాలు లేని వారందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ పథకం కింద ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. నేను పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వమిచ్చిన హామీల కోసం పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మోతిరాం నాయక్, ,సురేష్ గోండ, ఎల్లన్న, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 13 (జనం సాక్షి)**భవన నిర్మాణ కార్మి కులు అసంఘటిత నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమ స్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని కామారెడ్డి జిల్లా కేంద్ర ంలో భవన నిర్మాణానికి సంఘం ఆధ్వర్యంలో శనివారం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని చిన్న చిన్న సమస్యలకు కార్మికులను ఇబ్బంది పెడుతూ చదువురాని అమాయక కార్మికులను నానా అవస్థలకు గురి చేస్తున్నారని అ న్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు ఏఐసి టియు కార్మిక సంఘం అండగా ఉంటుందని తెలిపారు. పెండి ంగ్లో ఉన్న సమస్యలను వెంటనే కార్మిక శాఖ ఇతర శాఖ లు పరిష్కరించాలని లేనిపక్షంలో ఈ సమస్యల పైన రాష్ట్ర వ్యాప్త ంగా కార్యాచరణ రూపొందించుకుని ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయ కు లు జి శివాని, జిల్లా అధ్యక్షులు స్వామి, జబ్బర్ నాయక్, శేఖర్, పైలు, బాబు, స్వామి, అంజయ్య, రాజు, లింగం, నాయకులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### పలు వార్డులలో లబ్ధిదారులకు అందజేత

**సిరిసిల్ల టౌన్ జూలై 13 (జనం సాక్షి)** పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సం క్షే మ పథకాలను చేపట్టి అమలుపరుస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్లలోని పలు వార్డులలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శనివారం లబ్ధిదారులకు అందించారు. ఈ సంద ర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సబ్బం డ వర్గా ల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దేనని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని, జిల్లా అభివృ ద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు, నేతన్నలకు గతంలో పద్ద బకాయిలు ఇప్పటికే విడతల వారిగా అందించామని తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్ర మంలో ఆర్డీవో, ఎంఆర్ఓ, కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, చొప్పదండి ప్రకాష్, మ్యా ప్రసాద్, సూర దేవరాజు, యెల్లె లక్ష్మీనారాయణ, గడ్డం నరసయ్య, ఎండి ఖాజా శైలు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు



**రుద్రంగి జూలై 13 (జ నం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రానికి చెం దిన లక్కాకుల గంగా జల, ఉప్పు లూటి పెద్ద గంగా రం, పుటుకపు సురేష్, చిప్ప గ ణేష్, దేశవేని గంగాజెల కు సుమారు లక్ష 30 వేల రూపాయల ఆరు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను గ్రామ శాఖ అధ్య క్షుడు సామ మో హన్ రెడ్డి ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అనారో గ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్న పేద కుటుం బానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్, తర్రే లింగం,మండల ఉపాధ్యక్షుడు తర్రే మనోహర్, నాయకులు ఎర్రం గంగా నరసయ్య ,కేసిరెడ్డి నర్సిరెడ్డి, గండి నారాయణ మాడిశెట్టి అభిలాష్, సూర యాదయ్య, సర్గం పరంధాములు, గోడికారి హీరోజ్, దయ్యాల శ్రీనివాస్, వర్ల నారాయణ, అక్కెనపల్లి శ్రీనివాస్, గంధం మనోజ్, పడాల శ్రీనివాస్ అంబటి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## సైకాలజిస్ట్ కు ఇన్స్ పైరింగ్ అవార్డు

**సిరిసిల్ల టౌన్ జూలై 13 (జనం సాక్షి)** సిరిసిల్ల కు చెందిన సైకాలజిస్ట్ డాక్టర్ కె పున్నం చందర్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఇన్స్ పైరింగ్ సైకాలజిస్టు అవార్డును అందుకున్నారు. శనివారం హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో మాజీ మంత్రి త్రిపురాన వెంకటరత్నం, మాజీ కేంద్రమంత్రి ఎస్ వేణుగోపాల చారి, యాక్టర్ కె.వి ప్రదీప్ ల చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆత్మహత్యల నిరోధంపై తాను చేస్తున్న కృషి దేశవ్యాప్తంగా అనుసరణీయంగా ఉందని పలువురు వక్తలు ఆయన ను అభినందించారు. అవార్డు రావడం పట్ల పున్నం చందర్ ను సైకాలజిస్ట్ అల్వాల ఈశ్వర్, ఆడెపు వేణు, అయ్యప్ప రాము, ఎలగొండ ఆంజనేయులు, జె ఎస్ అరవింద్, వాసాల హరిప్రసాద్ లు అభినందించారు.


# దళిత బంధు రెండో విడతను వెంటనే విడుదల చేయాలి

## మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్



హుజురాబాద్, జూలై 13 ( జనం సాక్షి ) :దళిత బంధు రెండో విడత డబ్బులను వెంటనే విడుదల చెయ్యాలని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం హుజురాబాద్ లోని ఆయన నివాసంలో బండ శ్రీనివాస్ మాటా ్లడుతూ.... దేశంలోనే అతి పేద కుటుంబాలు అంటే దళిత కుటుంబాలే అని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులకు వారి కుటుంబాలను ఉపాధి ద్వారా ఆదుకోవాలని ఒక ఆలోచనతో దళిత బంధు పథకాన్ని రూ. 10 లక్షల ఆర్థిక సహాయంతో బ్యాంకుతో సంబంధం లేకుండా నేరుగా వారికి ఎలాంటి షరతులు లేకుండా ఈ పథకాన్ని హుజురాబాద్ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా ఈ పథకాన్ని ప్రారంభించా రన్నారు. ఇందులో దాదాపుగా 18,021 మంది దళిత కుటుంబాలు ఈ పథకానికి అర్హులయ్యారని, ఈ కుటుంబాలకు గత ప్రభుత్వంలో దళిత బంధు మొదటి విడతగా ఒక్కొక్కరికి సుమారు 5 లక్షల రూపాయలు మొదటి విడతగా ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో కొంతమంది వాహనాలను, మరికొంతమంది షాపులను, డైరీ ఫామ్ ఈ పథకం ద్వారా వినియోగించడం జరిగి దన్నారు.2023 అక్టోబర్ నెలలో అసెంబ్లీ ఎన్నికలు రావడం ద్వారా ఈ పథకానికి సంబంధించిన రెండో విడత ఎలక్షన్ కమిషన్ ఆపివేయడం జరిగిందనీ గుర్తు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం 10 లక్షల ఇచ్చింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దళితులకు 12 లక్షలు ఇస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చారనీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్న కనీసం 12 లక్షలు ఇవ్వకపోగా రెండో విడతగా వారి అకౌంట్లో ఉన్న డబ్బులను ఫ్రీజ్ చేయించి రెండో విడతను దళితులకు ఇవ్వకుండా వారిని ఇబ్బందులు పెడుతున్నారనీ ఆరోపించారు. రెండో విడత డబ్బులు రాక వారిలో కొంతమంది వాహనాలకు బాడీ కట్టించుకోలేని పరిస్థితి బండి నడిస్తేనే గాని ఆ కుటుంబాలకు తిండి దొరకని పరిస్థితి మరికొంతమంది వారి షాపులకు అద్దె కట్టలేక ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇన్ని రోజులు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను నియమించకపోవడం ఇప్పుడు నియమించిన తర్వాత కూడా స్పందించకపోవడం చాలా సిగ్గుచేటని ఆయన అన్నారు. లేనిచో తెలంగాణ రాష్ట్రం మొత్తం దళితులతో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు, మోరె మధు, మంద రాజేష్, శంకర్, చంద్రమౌళి, రమేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# వీణవంక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం మండల అధ్యక్షుడు ఏకగ్రీవ ఎన్నిక



వీణవంక జూలై 13 (జనం సాక్షి) వీణవంక మండల సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక అధ్యక్షునిగా తిప్పని సమ్మయ్య ఉపాధ్యక్షునిగా రమేష్ సదానందం మొగిలి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ కార్యదర్శిగా ఎల్లయ్య ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షునిగా ఎన్నికైన సమ్మయ్య గౌడ్ మాట్లా డుతూ... మండల గౌడ సంఘ అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడతానని ఏకగ్రీవంగా ఎన్నుకున్న గౌడ సోదరులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రాజమల్లు గౌడ్. నూతనంగాఎన్నికైన గౌడ సంఘ సభ్యులు గీత కార్మికులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# శ్రమదానం చేసిన లైబ్రరీ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు



బోధన్, జూలై 13 ( జన ంసాక్షి ) : సాలూర గ్రామంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం(లైబ్రరీ) వద్ద శనివారం లైబ్రరీ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు శ్రమదానం చేశారు. స్వచ్ఛభారత్ కార్యక్ర ్మంలో భాగంగా లైబ్రరీ పరిసరాలలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. అలాగే దోమలు వృద్ది చెందకుండా పూర్తిగా పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ సంధర్బంగ లైబ్రరీ అభివృద్ధి కమిటి అధ్యక్షులు స్వామిగౌడ్ మాట్లాడుతూ, ప్రస్తుతం వర్షాకాలం సందర్భంగా లైబ్రరీ పరిసర ప్రాంతంలో పిచ్చి గడ్డి పెరిగి ఇబ్బందిగా మారి oదని, దాంతో పిచ్చి గడ్డిని తొలగించినట్లు తెలిపారు. దోమలు పెరిగి సీజనల్ వ్యాధులకు కారణమ వుతాయనే కారణంతో నేడు లైబ్రరీ సభ్యుల ఆధ్వర్యంలో శుభ్రం చేయడం జరిగిందని తెలిపారు. ప్రతినెల ఇదేవిధంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపడతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో లైబ్రరీ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి లింబూరి లక్ష్మణ్ , ముఖ్య సలహాదారులు సింగడి పాండు, బొర్ర గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# పదవి బాధ్యతలు చేపట్టిన ది అర్బన్ బ్యాంక్ కరీంనగర్ నూతన పాలకవర్గ సభ్యులు



కరీంనగర్ బ్యూరో, జూలై 13 (జనం సాక్షి) : శనివారం రోజు బ్యాంకు సిఈఓ ఎన్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పదవి బాధ్యతలు చేపట్టిన ది అర్బన్ బ్యాంక్ కరీంనగర్ నూతన పాలకవర్గ సభ్యులు. నూతన పాలకవర్గ నియామకానికి సహకరించిన రవాణా, బీసీ సంక్షేమ శాఖ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి జిల్లా కాంగ్రెస్ నాయకత్వానికి నూతన పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అర్బన్ బ్యాంకు ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది సహకారంతో అభివృద్ధి చేపడుతాం వారు సందర్భంగా తెలిపారు. ఏళ్లుగా పెండింగ్లో ఉన్న డివిడెంట్ ఫండ్ ను మూడు నెలలలో విడుదలకు కృషి చేస్తాం అన్నారు. త్వరలోనే గంగాధర నూతన బ్రాంచ్ ప్రారం భోత్సవంతో పాటు కరీంనగర్ మెయిన్ బ్రాంచ్ పరిధిలో ఏటీఎం సెంటర్ ను ప్రారంభిస్తామన్నారు. నూతన పాలకవర్గ సభ్యులైన పర్సన్ ఇంచార్జి కమిటీ సభ్యులు గడ్డం విలాస్ రెడ్డి, మడుపు మోహన్, ముక్క భాస్కర్, బీరం ఆంజనేయులు, మహ్మద్ కలీం ఖాన్, రేగొండ సందీప్, మూల లక్ష్మి రవీందర్ రెడ్డి, ఎ.విద్యాసాగర్, ఇ.లక్ష్మణ్ రాజు, ఎండీ.సమి యొద్దీన్, మంగి రవీందర్ లను అర్బన్ బ్యాంక్ సిబ్బంది ఘనంగా సన్మానించినారు. నూతనంగా ఎన్నికైన వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రెహమాన్, కామిడి రామిరెడ్డి, మూల రవీందర్ రెడ్డి, సర్దార్ దన్న సింగ్, పోరండ్ల రమేష్, యం.డి. ఆమీర్, మూల జైపాల్, గంగుల దిలీప్, అనరాసు కుమార్, కుర్ర పోశయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ షబానా, పాంద్రాల లింగమూర్తి, రాజ్ కుమార్, అస్తపురం రమేష్, జ్యోతి, ఎండి.ఇమ్రాన్, శాన వాజ్, తాళ్లపల్లి అంజయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెహేంది కార్నిమల్ కార్యక్రమం

## సోమవారపు లావణ్య



గోదావరిఖని, జనం సాక్షి: స్థానిక జోహార్ నగర్ సరస్వతి విద్యా మందిర్ లో మెహేంది కార్నిమల్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా సరస్వతి స్కూల్ ప్రబంధనకారిని సోమవారపు లావణ్య పాల్గొని పిల్లలకు వారి తల్లిదండ్రులకు సంస్కృతి సంప్రదా యాల విలువలనుఅలాగే ఆషాడ మాసంలో ఉన్నటువంటి గోరింటాకు విశిష్టతను మరి పిల్లలకు వారి తల్లిదండ్రులకు కూడా నేర్పించడం జరిగింది మరియు ఈ యొక్క కార్యక్రమంలో ఎంత ఉత్సాహంతో పిల్లలు వారి తల్లిదండ్రులు గోరింటాకు కార్యక్రమంలో పాల్గొని గోరింటాకు వారి చేతులకు పెట్టుకొని పిల్లల వారి తల్లిదండ్రులు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సరస్వతి విద్యా మందిర్ కార్యదర్శి రవీందర్ , శ్రీనివాస్ , పద్మ , సుమాంజలి , జ్యోతి , అధిక సంఖ్యలో పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్సై మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సుంకరి విజయకుమార్



కమ్మర్పల్లి13జూలై(జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వ రావుపేట మండలం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న దళిత ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ జూన్ 30వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొని మృతి చెందడం చాలా బాధాకరమని మండలం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సుంకరి విజయ్ కుమార్ అన్నారు.ముందుగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సై శ్రీనివాస్ కు రెండు నిమిషాలు మౌనం పాటిం చారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతు దళిత యువ ఎస్సై శ్రీనివాస్ ను మానసి కంగా వేధించి హింసించి ప్రాణాలు కోల్పోయే పరిస్థితికి కారకులైన సిఐ జితేందర్ రెడ్డి, కానిస్టేబుల్ సన్యాసి నాయుడు, సుభాని,శేఖర్,శివనాగరాజు లపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవినీతి పై యుద్ధం చేసే నిజాయితీ గల ఒక పోలీస్ ఆఫీసర్ ను కక్షపూరితంగా ప్రాణాలు కోల్పోయేలా వేధి ంపు చేయడం చాలా దారుణమని. న్యాయం చేయాల్సిన పోలీసు వ్యవస్థలోనే ఉద్యోగుల పట్ల ఇలాంటి వేధిం పులకు గురిచేయడం చాలా బాధాకరమన్నారు. .వెంటనే ప్రభుత్వ ము పోలీస్ శాఖ స్పందించి బాధిత కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రే షియా శ్రీనివాస్ భార్యకు గ్రూప్-2 ఉద్యోగం ఐదు ఎకరాల భూమి ప్రకటించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యువజన సంఘం గౌరవ అధ్యక్షులు పాలెపు నర్సయ్య,క్రియాశీల కార్యదర్శి గుర్రం నరేష్ కార్యవర్గ సభ్యులు లెక్చరర్ సాయన్న,పాలెపు చిన్న గంగారాం,పత్రి రవి, బండి ఆంజనేయులు,కొట్టి కంటి బాబురావు, అనిల్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ స్పైరింగ్ సైకాలజిస్ట్ అవార్డ్ అందుకున్న మీసాల ప్రణయ్

గోదావరిఖని, జనం సాక్షి:రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి న్యూ మారేడుపాక ప్రాంతానికి చెందిన మీసాల ప్రణయ్ ఇన్ స్పైరింగ్ సైకాలజిస్ట్ అవార్డ్ అందుకున్నారు. తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ 7వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన అవార్డ్స్ ఫంక్షన్ లో మాజీ కేంద్ర మంత్రి డా. ఎస్ వేణుగోపాలచారి, మాజీ మంత్రి, జాతీయ మహిళా కమీషన్ మాజీ సలహాదారు, డా. త్రిపురాన తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా. మోతుకూరి రాంచందర్ చేతులమీదుగా అవార్డు అందుకొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నాగరిగారి ప్రీతంశుభాకాంక్షలు తెలిపిన కల్వల శ్రీనివాస్

**సుల్తానాబాద్,జూలై 13(జనంసాక్షి) :** ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్గా నాగరిగారి ప్రీతం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హైదరాబాదులోని తన చాంబర్లో ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు కలవల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కల్వల శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంజూరు అయిన ఎస్సీ కార్పొరేషన్ రుణాలు అభివృద్ధిపై కల్వల శ్రీనివాస్ నాగరి గారి ప్రీతం తో చర్చించడంతో సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు గీసా రాజు ,చలిగంటి సదయ్య ,కనకం రణధీర్, పాల్గొన్నారు.

## రేగడి మద్దికుంట అల్లిపూర్ గ్రామాలలో వైద్య సిబ్బంది ఇంటింటా సర్వే

### జిల్లా విద్యాధికారి ప్రమోద్ కుమార్ సందర్శన



**సుల్తానాబాద్,జూలై 13(జనంసాక్షి) :** మండలంలోని రేగడి మద్దికుంట అల్లిపూర్ గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గర్రెపల్లి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఇంటింటా సర్వే నిర్వహిం చారు. జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ సందర్శించి పలు సూచనలు సలహాలు అందజే శారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇంటి ఆవరణ లో నీటి నిలువలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు అనుదీప్ తో పాటు సూపర్వైజర్ వెంకట్ రెడ్డి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విష జ్వరాలతో బాధపడుతున్న వారిని పరామర్శిస్తున్న నల్ల



సుల్తానాబాద్,జూలై 13(జనంసాక్షి) : మండలంలోని అల్లిపూర్ రేగడి మద్దికుంట గ్రామాలకు చెందిన పలువురు తీవ్ర జ్వరాలతో బాధపడుతూ సుల్తానాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురుని బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నల్ల మనోహర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ తో మాట్లాడి జ్వరాలతో బాధపడుతున్న పలువురికి మెరుగైన చికిత్స అందేయాలని కోరారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిశుభ్రం పాటించి దోమలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని. ప్రజలకు సూచించారు.

## ప్రతీక్‌ఠాకూర్ పరామర్శించిన ఎమ్మెల్యే విజయరామణారావు



**గోదావరిఖని, జనంసాక్షి** :రావ ుగుండం నియోజకవర్గ శాసన సభ్యులు రాజ్‌ఠాకూర్ కుమారుడు డెంగ్యూ జ్వరంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ప్రతీక్ ఠాకూ ర్‌ను పెద్దపల్లి శాసనసభ్యులు విజయరామణారావు పరమర్శిం చారు .అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్, గ్రామాల్లో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా రోగాలు దూరమవుతాయని తెలిపారు. ప్రజలు డాక్టర్ల సూచనలు పాటించాలని,ఇంటి పరిసరాలలో వృధా, వర్షం నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అవగాహన కల్పించారు. పంచాయితీ అధికారులు పారిశుధ్యం, తాగునీటి క్లోరినేషన్ పై దృష్టిసారించాలని ఆదేశించారు. వ్యాధులు సోకినట్లు అనుమానితులుంటే వెంటనే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్టు తెలిపారు.

# పేకాట స్థావరంపై దాడి

### ఏడుగురిని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్

**రామగుండం, జనంసాక్షి :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ రవిప్రసాద్, సిబ్బంది, హెడ్‌కానిస్టేబుల్ రాజేందర్, మహేందర్, కానిస్టేబుల్ ప్రకాష్, అఖిల్, మల్లేష్, రాజేందర్, సునీల్‌తో కలిసి శనివారం రైడ్ చేశారు.07గురు వ్యక్తులను పట్టుకున్నారు. మరో ఇద్దరు పారిపోయారు.పట్టుకున్న వారినుంచి రూ.17,200 నగదు, 04 మొబైల్స్, 02 బైక్‌లు, 01 ఆటో ను స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన వ్యక్తులు, స్వాధీనం చేసుకున్న నగదు, సెలఫోన్లు, ద్విచక్ర వాహనం, ఆటో, పెకముక్కలను స్వాధీనం చేసుకున్నారు.తదుపరి విచారణ నిమిత్తం రామగుండం పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.పట్టుపడిన వారి వివరాలు గోదావరిఖని అశోక్‌నగర్‌కు చెందిన ఎం.డీ.బషీర్, అంతర్గాం మండల కేంద్రానికి చెందిన ఆల్లకుంట రమేష్, ఎన్టీపీసీకి చెందిన శ్రీనివాస్, పుట్నూరిలు నారాయణ, దుస్సా నరేష్, చింతమణి కాంత, ఎన్టీపీసీ కాకతీయనగర్‌కు చెందిన తమ్మిశెట్టి మహేష్‌ను అదుపులోకి తీసుకున్నారు.పరారిలో ఉన్న వారి వివరాలు అంతర్గాం మండల కేంద్రానికి చెందిన నరేష్ పరారీలో ఉన్నారు.

# కలెక్టర్ గారు నా భూమికి పట్టా ఇప్పించరూ

### గిన్నిస్ రికార్డు అవార్డు గ్రహీత కత్తుల కిషన్ ఆవేదన

### కత్తులు మింగిన కనికరం చని వైనం

### జిల్లా కలెక్టర్ గారు ఆదుకోవాలని వినతి

**సుల్తానాబాద్,జూలై 13(జనంసాక్షి) :** కోటి కోసం కోటి విద్యలు అన్న ట్లు ప్రపంచం తిరిగి రికార్డు సాధించిన జీవనోపాధి లేక సతమతం అవుతున్నాడు గిన్నిస్ రికార్డు అవార్డు గ్రహిత కత్తుల కిషన్. వివరాలు లోకి వెళితే సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామానికి చెందిన కత్తుల కిషన్ తన కత్తుల విన్యాసంతో ప్రపంచాన్ని గెలిచిన తాను మాత్రం నివాసం ఉంటున్న చిన్నకల్వల గ్రామంలో మాత్రం తనను గుర్తించి ఇచ్చిన ప్రభుత్వ భూమికి పట్టాలేక సతమతం అవుతున్నాడు. గత కొన్ని సంవత్సరాల క్రితం గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన కత్తుల కిషన్ కు సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో ప్రభుత్వ భూమి 18 గుంటల తో పాటు మరో 30 గుంటల భూమిని సాగు చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం ఇచ్చింది. ఇప్పటివరకు అట్టి భూమిలో సాగు చేసుకుంటూ జీవిస్తున్న కత్తుల కిషన్ పట్టా సర్టిఫికెట్ మంజూరు కోసం ఏళ్ల తరబడి అధికారులు ప్రభుత్వ కార్యాలయాల్లో చుట్టూ తిరిగిన ఫలితం లేకపోయిందని తన ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచ గిన్నిస్ రికార్డు సాధించిన కత్తుల కిషన్ కు భార్యతో పాటు ఐదుగురు కూతుర్లు ఉన్నారు. అప్పుచేసి ఐదుగురు కూతుర్లకు వివాహం జరిపించిన కత్తుల కిషన్ జీవనోపాధి లేక సతమతం అవుతున్నాడు. కాళ్లకు చెప్పులు అరిగేలా తిరగడంతో గత తెలంగాణ ప్రభుత్వం కత్తుల కిషన్ జీవనోపాధి నిమిత్తం ప్రభుత్వ భూమి చూపించడంతో కేవలం 18 గుంటల భూమి మాత్రమే సాగుకు యోగ్యంగా ఉందని మిగతా 30 గుంటల భూమిలో ప్రక్కనే వాగుండడం తుమ్మ చెట్లు బలిసి సాగుకు యోగ్యంగా లేకపోవడంతో కుటుంబం గడవక కత్తుల కిషన్ దీనావస్థతతో ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు తన దీనావస్థను మానవత దృక్పథంతో అర్థం చేసుకొని తనకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతున్నారు. కాగా ప్రపంచ గిన్నిస్ రికార్డు అవార్డు గ్రహీతగా పేరుపొందిన కత్తుల కిషన్ కు ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి పారితోషికం కానీ ఇవ్వలేదని కనీసం పింఛన్ కూడా రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదుగురు కూతుర్ల వివాహం చేసి అప్పులపాలై దుర్భర జీవితాన్ని గడుపుతున్నానని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని కత్తుల కిషన్ తో పాటు వారి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



# మన దేశం వ్యవసాయ ఆధారిత దేశం

### విద్యార్థులు వ్యవసాయం పై అవగాహన కలిగి ఉండాలి

### సెయింట్ మేరీస్ కరెస్పాండెంట్ శౌరెడ్డి



**సుల్తానాబాద్,జూలై 13(జనంసాక్షి) :** మనదేశం ముఖ్యంగా వ్యవసాయ ఆధారిత దేశం అని, విద్యార్థులు విద్యార్థి దశ నుండే వ్యవసాయం పై అవగాహన కలిగి ఉంటే మున్ముందు ఎన్నో నూతన ఉత్పత్తులకు కారణ భూతులవుతారని సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ కరెస్పాండెంట్ హెచ్ఎం ఫాదర్ కాసు శౌరెడ్డి పేర్కొన్నారు. సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామంలోని పొలాలలో ఫాదర్ శౌరెడ్డి, ఉపాధ్యాయినిలు రజిత, జవేరియా ల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఒక రైతు వరి ధాన్యం పండించడానికి అవలంభించే పద్ధతులను స్వయంగా విద్యార్థులకు వివరిస్తూ వారితో పంటపొలాలలో పొలంపనులు చేయిస్తూ అవగా హనకల్పించారు. ఈ సందర్భంగా ఫాదర్ శౌరెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రపంచానికి వెన్నెముక వంటివారని, రైతును రాజు అనేకంటే చక్రవర్తి అని సంభోధిస్తే సరైన పిలుపు అని అన్నారు. వ్యవసాయం చేస్తూ రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందులు, నీటి ఎద్దడి, చీడపీడలు అన్నారు. జూలై నెలలో వర్షాలు కురిసి నప్పుడు వంటలు వేస్తారని, వర్షాలు బాగా కురుస్తే పంటలు బాగా పండుతాయని లేని ఎడల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వర్షానికి ప్రత్యామ్నాయంగా బోరుబావులు, కెనాల్ వాటర్, బావుల పైన ఆధారపడతారన్నారు. తమ పిల్లలను చదివించడంకోసం రైతులు పొల్లాల్లో పడుతున్న కష్టాలను కళ్లారా చూపించడం ముఖ్యఉద్దేశమన్నారు. అతేకాకుండా విద్యార్థులు చదువుల్లోడాక్టర్, ఇంజనీర్, లాయర్ అన్న అతికొద్ది కోర్సులనే కాకుండా వ్యవసాయం పై కూడా ఆసక్తి కలిగి ఉంటే మున్ముందు ప్రత్యామ్నాయ మార్గాలు – ఆలోచించి గొప్ప వ్యవసాయ సైంటిస్టుగా ఎదిగి రైతులకు అండగా నిలుస్తారన్న సదుద్దేశంతోనే నేటి కార్యక్రమం చేపట్టామని ఇందుకు సహకరించిన రైతులకు, ఉ పాధ్యాయినిలకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.(ఫొటో 1) విద్యార్థిని శశికావ్య మాట్లాడుతూ : వ్యవసాయం అనేది మానవ నాగరికత, మనుగడకు అనేక లాభాలను కలిగి ఉన్నాయి. వ్యవసాయం అనేది రైతులకు వెన్నెముక మంటిది. రైతులే లేకుంటే మనమే లేము. రైతుల వల్లనే మనం బ్రతుకుతున్నాము. రాత్రనకా, పగలనక చాలా కష్టపడి రైతులు మనకొసం ఆహారధాన్యాలను పండిస్తున్నారు. అందుకే వారికి మనం ప్రత్యేక గౌరవం ఇవ్వాలి.

## డాక్టరేట్ అందుకున్న జగిత్యాల జిల్లా వాసి నక్కరాజు

### అభినందించిన ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు

**జగిత్యాల బ్యూరో , జూలై 13,( జనం సాక్షి)**జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన ఆధ్యాత్మిక వేత్త, విద్యావేత్త నక్క రాజు డాక్టరేట్ అందుకున్నారు.తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియం హైదరాబాదులో ఆసియా ఇంటర్నేషనల్ రీసర్చ్ యూనివర్సిటీ నుండి విద్య, ఆధ్యాత్మిక రంగాలలో చేసిన సేవలను గుర్తించి నక్కరాజు కు డాక్టరేట్ అందించారు. డాక్టర్ అవార్డు గ్రహీత శ్రీ గ్లోబల్ హై స్కూల్ బుగ్గారం కరస్పాండెంట్ నక్క రాజును ట్రస్మా జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి శ్రీధర్ రావు అభినందించారు.ఈ సందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ నక్క రాజు డాక్టరేట్ అందుకోవడం బుగ్గారం మండలానికె కాకుండా జగిత్యాల జిల్లాకే గర్వకారణమని అన్నారు.జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం.కిషన్ రెడ్డి, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లయూనియన్ జగిత్యాల జిల్లా మేధావులు, మిత్రులు అభినందించారు.

## ఇన్‌స్పైరింగ్ సైకాలజిస్ట్ అవార్డ్ అందుకున్న ప్రణయ్

**రామగుండం, జనంసాక్షి :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి న్యూ మారేడుపాక ప్రాంతానికి చెందిన మీసాల ప్రణయ్ ఇన్ స్పైరింగ్ సైకాలజిస్ట్ అవార్డ్ అందుకున్నారు. తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ 7వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన అవార్డ్స్ ఫంక్షన్‌లో మాజీ కేంద్ర మంత్రి డా.ఎస్ వేణుగోపాలచారి, మాజీ మంత్రి, జాతీయ మహిళా కమీషన్ మాజీ సలహాదారు, డా. త్రిపురాన వెంకటరత్నం, ప్రముఖ సినీ నటులు కేవి ప్రదీప్, తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా. మోతుకూరి రాంచందర్ చేతులమీదుగా అవార్డు అందుకొన్నారు.